# గోళాకార దర్పణాలలో కాంతి పరావర్తనం

1. దర్పణం యొక్క జ్యామితీయ కేంద్రం .......................

2. గోళాకార దర్పణం ఏ గోళానికి చెందినదో ఆ గోళం యొక్క కేంద్రం ...................................

3. ఒక గోళాకార దర్పణం యొక్క వక్రతా వ్యాసార్థం 30 సెం.మీ. అయితే దాని నాభ్యాంతరం విలువ ................ సెం.మీ.

4. ఒక పుటాకార దర్పణంపై నున్న ఏదేని బిందువు నుండి వక్రతా కేంద్రాన్ని కలిపే సరళరేఖను ......................... అంటారు.

5. ఒక పుటాకార దర్పణం ఎదురుగా వస్తువును వక్రతా కేంద్రం వద్ద ఉంచినపుడు దాని ప్రతిబింబ స్థానం, పరిమాణం .................................................................

6. పుటాకార దర్పణం ఎదురుగా వస్తువును ఏ స్థానంలో ఉంచినపుడు దాని ప్రతిబింబం వస్తు పరిమాణం కన్నా పెద్దగా ఉంటుంది?

........................................................................

7. పుటాకార దర్పణంపై పతనమైన సమాంతర కాంతి కిరణాలు పరావర్తనం చెందాక ..................... గుండా ప్రయాణిస్తాయి.

8. పుటాకార దర్పణం ఎదురుగా వస్తువును నాభి వద్ద ఉంచినపుడు దాని ప్రతిబింబం స్థానం ..........................

9. ఎల్లపుడు వస్తు పరిమాణం కన్నా చిన్నదైన మిథ్యా ప్రతిబింబాన్ని ఏర్పరిచే దర్పణం ..........................

10. కుంభాకార దర్పణం ఎదురుగా నున్న ఒక వస్తువు నుంచి వచ్చే కాంతి కిరణం దర్పణం నాభి దిశలో ప్రయాణిస్తే పరావర్తనం చెందాక దాని ప్రయాణ మార్గం ................................................................. వస్తున్నట్లు కనిపిస్తుంది.

11. 5 సెం.మీ. నాభ్యాంతరం గల ఒక పుటాకార దర్పణం ఎదురుగా 4 సెం.మీ. దూరంలో ఒక వస్తువును ఉంచితే ప్రతిబింబ దూరం .........................

12. వస్తుదూరం, ప్రతిబింబదూరం, నాభ్యాంతరంల మధ్య సంబంధాన్ని తెలిపే సూత్రం ......................................

13. పుటాకార దర్పణం విషయంలో వస్తుదూరం = 10సెం.మీ., ప్రతిబింబదూరం = 10 సెం.మీ., నాభ్యాంతరం = 5సెం.మీ. ఐతే సంజ్ఞా సాంప్రదాయం ప్రకారం వస్తుదూరం = ..........., ప్రతిబింబదూరం= .............., నాభ్యాంతరం= ......................

14. కుంభాకార దర్పణం విషయంలో వస్తుదూరం = 10సెం.మీ., ప్రతిబింబదూరం = 3.3 సెం.మీ., నాభ్యాంతరం = 5సెం.మీ. ఐతే సంజ్ఞా సాంప్రదాయం ప్రకారం వస్తుదూరం = ..........., ప్రతిబింబదూరం= .............., నాభ్యాంతరం= ......................

15. కుంభాకార దర్పణం ఆవర్ధనం ....................................

16. పుటాకార దర్పణం విషయంలో వక్రతా కేంద్రం వద్ద వస్తువు ఉన్నపుడు దాని ప్రతిబింబం వక్రతా కేంద్రం వద్దనే సమాన పరిమాణంతో ఏర్పడుతుంది. అయిన ఆవర్ధనం = .....................

17. పుటాకార దర్పణం విషయంలో వస్తువు వక్రతా కేంద్రం ఆవల ఉన్న సందర్భానికి ఆవర్ధనం = .................

18. షేవింగ్ మిర్రర్ గా ఉపయోగించే గోళాకార దర్పణం ......................................

19. టి - జంక్షన్ లలో వాహన ప్రమాదాలను నివారించుటకు ఉపయోగించే దర్పణం .......................

20. సోలార్ కుక్కర్, డిష్ యాంటినా, వాహనాల హెడ్ లైట్స్‌లలో ఉపయోగించే పరావర్తన తలం ......................